# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 29-01-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ – ఇస్రో చేపట్టిన వందవ ప్రయోగాన్ని ఈ ఉదయం విజయవంతంగా చేపట్టింది.**
2. **ప్రపంచ క్రీడా రంగంలో భారత్ స్థాయిని పెంచేందుకు కేంద్రప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.**
3. **ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై పార్లమెంట్ సభ్యులు కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు.**
4. **దావోస్ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర లక్షా 80 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించిందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వెల్లడించారు.**
5. **ప్రజా సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోందని పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.**

==========================

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ – ఇస్రో చేపట్టిన వందవ ప్రయోగాన్ని ఈ ఉదయం 6 గంటల 23 నిమిషాలకు విజయవంతంగా చేపట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీహరికోట రెండో ప్రయోగ వేదిక నుంచి రెండవ జనరేషన్ నావిగేషన్ జీఎస్ఎల్వి 15 ఎన్విఎస్-2 ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది. ఈ ప్రయోగంతో 100 లాంచ్ లు ఇస్రో పూర్తి చేసుకుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

--------------------------

ప్రపంచ క్రీడా రంగంలో భారత్ స్థాయిని పెంచేందుకు కేంద్రప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో 38వ జాతీయ క్రీడలను ప్రధానమంత్రి నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ ప్రసంగిస్తూ, గత దశాబ్దంలో క్రీడలకు కేటాయించే బడ్జెట్ మూడు రెట్లు పెరిగిందని, ఖేలో ఇండియా వంటి కార్యక్రమాల కింద ఆధునిక సౌకర్యాలను కల్పిస్తున్నామని పేర్కొంటూ...

వాయిస్ 25 సెకన్లు

కాగా 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి దాదాపు 10 వేల మంది క్రీడాకారులు ఈ జాతీయ

క్రీడల్లో పాల్గొంటున్నారు. ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖండ్‌లోని 11 నగరాల్లో 35 క్రీడా విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయి.

---------------------------

ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై పార్లమెంట్ సభ్యులు కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన విధానాలపై ఆయన నిన్న గుంటూరు జిల్లా ఉండవల్లిలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రాజధాని అమరావతిని హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలతో అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు ఈ ఐదేళ్లలో శంకుస్థాపన చేసేలా పార్లమెంట్ సభ్యులు ప్రయత్నించాలని అన్నారు. గోదావరి- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం సహకరించేలా పార్లమెంట్ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

---------------------------

దావోస్ పర్యటనలో తెలంగాణ రాష్ట్రం లక్షా 80 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించిందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వివరాలను మంత్రి శ్రీధర్ రెడ్డితో కలిసి పాత్రికేయులకు వెల్లడించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది కంటే ఈ ఏడాది పర్యటనలో తెలంగాణకు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఎనర్జీ విధానాల ద్వారా పెట్టుబడులు ఎక్కువ సాధించగలిగామని రేవంత్ రెడ్డి పేర్కొంటూ,

వాయిస్ .. 35 సెకన్లు

---------------------------

కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఎర్రకోట వద్ద రేపు "భారత్ పర్వ్" కార్యక్రమం జరుగుతోంది. దేశంలోని విభిన్న సంస్కృతులను, పర్యాటక ఆకర్షణలను ప్రదర్శిస్తూ పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పాటు చేసిన పెవిలియన్‌లు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. దేశంలోని వైవిధ్యాన్ని తెలిపే భారత్ పర్వ్ పై ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం రేపు ఉదయం 10 గంటలకు ప్రసారమవుతుంది.

---------------------------

ప్రజా సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోందని పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలిలో మంత్రి నిన్న పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ 25 సెకన్లు

---------------------------

తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో ప్రసిద్ధ గిరిజన నాగోబా జాతర మహాపూజతో గత రాత్రి నుంచి ప్రారంభమైంది. పూజా కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మెస్రం వంశీయులు

పాల్గొన్నారు. జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నాగోబా జాతరకు తెలుగు రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరవుతారు. మరోవైపు 'నాగోబా జాతర' సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. పుష్య అమావాస్య నాడు జరిగే ఈ ఆదివాసీ సంబరం తెలంగాణ సాంస్కృతిక వైభవమని పేర్కొన్నారు.

---------------------------

సుప్రసిద్ధ తెలుగు సినీ గీత రచయిత వేటూరి సుందరరామ్మూర్తి జయంతి ఈరోజు. కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లిలో జన్మించిన ఆయన తెలుగు చలనచిత్ర పాటల సాహిత్యానికి మారుపేరుగా నిలిచారు. తొలినాళ్ళలో పాత్రికేయునిగా పనిచేసిన వేటూరి, కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన 'ఓ సీత కథ' ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారు. తెలుగు సినీ గీత రచయితగా 5 వేలకు పైగా పాటలు రాశారు. వేటూరి 8 నంది అవార్డులతో పాటు, ఒక జాతీయ పురస్కారం అందుకున్నారు. వేటూరి జయంతి సందర్భంగా ఆయన కలం నుంచి జాలువారిన ఒక సందేశాత్మక గీతంలో కొంత భాగం విందాం.

పాట 32 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో పొడి వాతావరణం కొనసాగుతుందని, కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ఎల్.నారాయణ తెలుపుతూ...

వాయిస్ 16 సెకన్లు

---------------------------

భారత్ ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదు క్రికెట్ మ్యాచ్ ల టీ20 సిరీస్‌లో భాగంగా గత రాత్రి గుజరాత్‌లోని రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడవ మ్యాచ్ లో ఇంగ్లాండ్ జట్టు విజయం సాధించింది.

======================